క్లుప్తంగా

కాంగ్రెస్‌తోనే సంక్షేమ ఫలాలు


మాట్లాడుతున్న బాబర్ సలీంపాషా

జ్యోతినగర్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా అన్నారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వెంగల పద్మలత, బాపు, డీసీసీ కార్యదర్శి రహీం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్లా, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

కారులో తరలిస్తున్న సామగ్రి స్వాధీనం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పొట్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ప్రతినిధి వెంకటేశ్ తన కారులో అక్రమంగా తరలిస్తున్న సామగ్రిని ఫ్లయింగ్ స్క్వాడ్ టీం (ఎఫ్ఎస్టీ) పట్టుకున్నారు. టీ–షర్టులు, 200 టోపీలు, 600 కండువాలు పట్టుకొని కారును స్వాధీనం చేసుకున్నట్లు ఎఫ్ఎస్టీ అకౌంట్స్ అధికారి అర్చన పేర్కొన్నారు. కారుతో పాటు సామగ్రిని అంతర్గాం పోలీసులకు అప్పగించగా ఎస్సై సంతోష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పూజారికి దీపదానం

రామగుండం: రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలు పొందాలని కార్తీకపౌర్ణమి సందర్భంగా సోమవారం బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొద్దుపల్లి శ్రీ నివాస్–సరిత దంపతులు దీపదానం చేసి తమ అభిమానం చాటుకున్నారు.


అమిత్ షా సభకు తరలిన నాయకులు

జూలపల్లి: జిల్లాకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే అమిత్ షా బహిరంగ సభకు మండలకేంద్రంతో పాటు పలు గ్రామాలనుంచి నాయకులు తరలివెళ్లారు. ఉపసర్పంచ్ కొప్పుల మహేశ్, గుడిపాటి సంతోశ్ రెడ్డి ఆధ్వరంలో అభిమానులు, వాహనాల్లో తరలివెళ్లారు. నాయకులు కొమురయ్య, ఆంజనేయులు, సాయి, లక్ష్మీనారాయణ, మల్లేశం, యువకులు, మహిళలు తదితరులున్నారు.

దాసరికి మద్దతుగా ఇంటింటా ప్రచారం

ఎలిగేడు: అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ పెద్దపల్లి ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మండిగ రేణుక, ఎంపీపీ స్రవంతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నరినేని సుధాకర్‌రావు, ప్రవీణ్, వినోద్, తిరుపతిరెడ్డి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కష్టాలే


మాట్లాడుతున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ పార్టీకి ఓటువేస్తే మళ్లీ కష్టాలు తప్పవని టీబీజీకేఎస్ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్, బీఆర్ఎస్ కాలనీ పట్టణ అధ్యక్షుడు సదయ్య అన్నారు. సోమవారం ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను వివరించారు. సింగరేణి కార్మికులతో పాటు ప్రజలకు చేసిన పనులను చూసి రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌ను ఆశీర్వదించాలని కోరారు.

ప్రలోభాలకు లొంగొద్దు


మాట్లాడుతున్న నారాయణరెడ్డి

మంథని: నాయకులు ఇచ్చే మద్యం, నగదుకు ప్రజలు లొంగవద్దని, అభివృద్ధి చేసే వారిని గుర్తించి, ఎన్నికల్లో ఆశీర్వదించాలని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి కోరారు. సోమవారం మంథనిని వ్యాపారులతో పాటు పలువురిని కలిసి ఓటు అభ్యర్థించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి అట్టెం రమేశ్, మండల అధ్యక్షుడు కాసిపేట రాజకుమార్, మంథని సెక్టార్ అధ్యక్షుడు చకినారపు లక్ష్మణ్, మండల కార్యదర్శి కన్నూరి సదానందం, నాయకులు చెందు రెడ్డి, అమర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు 'కార్తీక' శోభ

కార్తీక పౌర్ణమి సందర్భంగా పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల పరిధిలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఉదయమే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలు వెలిగించారు. రామగుండం పట్టణంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. పలు ఆలయాల వద్ద అన్నదానం చేశారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


ఫెర్టిలైజర్ సిటీ : సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్న భక్తులు


ఫెర్టిలైజర్ సిటీ : శివుడికి పూజలు చేస్తున్న భక్తులు


కమాన్‌పూర్ : శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


జూలపల్లి : పూజలు చేస్తున్న భక్తులు


పూజల్లో పాల్గొన్న భక్తులు




పెద్దపల్లి రూరల్ : వేంకటేశ్వరాలయంలో దర్శనం కోసం బారులు


గోదావరి ఖని టౌన్ : కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

రామగుండం : సత్యనారాయణ వ్రతంలో భక్తులు

1950 నంబరుకు ఫిర్యాదులు

పెద్దపల్లిరూరల్: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిర్భయంగా ఫిర్యాదులు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. టోల్‌ఫ్రీ 1950 నంబరు ద్వారా ఇప్పటివరకు 1620 ఫిర్యాదులు అందాయన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా 213 ఫిర్యాదులు అందగా వాటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అలాగే చెక్‌పోస్టుల వద్ద చేపట్టిన తనిఖీల్లో రూ.4 కోట్ల 58లక్షల51వేల360ల్లో రూ.కోటి23లక్షల72వేల360లకు ఆధారాలు చూపడంతో విడుదల చేసినట్లు వివరించారు. సరైన ఆధారాలు చూపని కారణంగా రూ.3 కోట్ల 34 లక్షల 79వేలను సీజ్ చేసి ఉంచినట్లు తెలిపార

కేంద్ర బలగాల కవాతు

మంథని: మంథని పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎక్లాస్‌పూర్‌లో సోమవారం సీఐ సతీశ్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కవాతు నిర్వహించినట్లు సీఐ తెలిపారు. మంథని, రామగిరి, ముత్తారం ఎస్సైలు కిరణ్, రాణి వర్మ, రవి ప్రసాద్, మధుసూదన్, సిబ్బంది పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండలంలోని నాగారం, రొంపికుంట, సిద్దిపల్లె, పేంచికల్‌పేట, జూలపల్లి గ్రామాల్లో కమాన్‌పూర్ ఎస్సై కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

శ్రమ దోపిడీకి గురిచేస్తున్న యాజమాన్యం

రామగిరి: సింగరేణి యాజమాన్యం కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుందని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. సోమవారం ఆర్జీ–3 డివిజన్ పరిధిలోని ఏపీఏ గనిలో ఆయన పర్యటించారు. కాల్గో బెల్ట్, పంపు ఆపరేటర్ల సమస్యలు, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పని గంటలు ఎక్కువగా ఉన్నా ఓటీ ప్రకటించడం లేదని, కార్మికులు విన్నవించినా యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతుందన్నారు. సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ ఉమ మహేశ్వర్, బ్రాంచ్ సెక్రటరీ క్రాంతికిరణ్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి సేవచేస్తా


ప్రచారంలో మాట్లాడుతున్న దాసరి ఉష

పెద్దపల్లిరూరల్: రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి సేవచేసే అవకాశం కల్పించాలని బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష కోరారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని కమాన్, రాజీవ్‌నగర్, చందపల్లిలో సోమవారం ప్రచారం నిర్వహించారు. .

ఓటమి భయంతోనే పెద్దపల్లికి..

సుల్తానాబాద్ రూరల్: బీఆర్ఎస్ ఓటమి భయంతోనే పెద్దపల్లిలో కల్వకుంట్ల ఫ్యామిలీ ప్రచారం చేస్తుందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష అన్నారు. మండలంలోని చిన్నకల్వల, కొదురుపాక, నారాయణపూర్‌లో ప్రచారం చేశారు.

సుల్తానాబాద్ : కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష అన్నారు. పట్టణంలోని రెండో వార్డులో ప్రచారం నిర్వహించారు. బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్ పటేల్, మాజీ జెడ్పీటీసీ ఈర్ల కొమరయ్య, తదితరులు పాల్గొన్నారు

ఎలిగేడులో..

ఎలిగేడు: అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉషను గెలిపించాలని కోరుతూ మండలంలోని గ్రామాల్లో బీఎస్పీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అవకాశం ఇస్తే అన్ని విధాలా అభివృద్ధి

- మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌రెడ్డి


ఓటు అభ్యర్థిస్తున్న సునీల్‌రెడ్డి

మంథని: కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను నమ్మితే మోసపోతామని రానున్న ఎన్నికల్లో బీజేపీని ఆదరించాలని ఆ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి కోరారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురితో పాటు మండలంలోని సిరిపురం, మల్లేపల్లి, లక్కెపూర్, తోట గోపయ్యపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తనకు ఒకసారి అవకాశం ఇస్తే అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పిస్తానన్నారు. ఈ ప్రాంతానికి పారిశ్రామికంగా ఇండస్ట్రియల్ తీసుకురావడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు విఫలమయ్యారన్నారు. బీజేపీకి ఓటువేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

దండం పెడతా.. ఒక్క అవకాశం ఇవ్వండి


ఓటు అభ్యరిస్తున్న లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి: దండం పెట్టి కోరుతున్న నాలుగుసార్లు ఓటమి చెందానని ఒక్కసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ప్రజాసేవ చేసేందుకు భాగ్యం కల్పించాలని ధర్మపురి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రజలను కోరారు. మండలంలోని బతికపల్లి, వెంగళాయిపేట గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఓటమి చెందిన తాను ధర్మపురి ప్రజల వెన్నంటి ఉండి ప్రజాసమస్యలపై పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేసి తీరుతుందన్నారు. నందగిరి, వెంగళాయిపేట గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ గజ్జల స్వామి, బతికపల్లి సర్పంచి శోభారాణి, నాయకులు రాములుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, తిరుపతి, కుమార్, కిషన్, కృష్ణహరి, మ ల్లేశం, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



పెద్దపల్లిరూరల్: జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్, అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్, అరుణశ్రీ, రిటర్నింగ్ అధికారి మధుమోహన్, హనుమా నాయక్ పాల్గొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, పోలింగ్ కేంద్రాల వద్ద పాటించాల్సిన పద్ధతులపై పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రచార గడువు మంగళవారం సాయంత్రం 5గంటలకు, మంథనిలో 4గంటలకే ముగుస్తుందన్నారు. ఈవీఎం తరలింపునకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పెద్దపల్లి, మంథని, రామగుండం అసెంబ్లీ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తున్నట్లు ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. ఎన్నికల డీటీ ప్రవీణ్, ఏవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న నాయకులు, మహిళలు

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల సీనియర్ నాయకుడు తువ్వ సతీశ్‌యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. కన్నాల, బోడగుట్టపల్లి గ్రామాల్లో మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మద్దతుగా నాయకులు ప్రచారం చేశారు. పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు భూతగడ్డల రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి సతీశ్ ఆధ్వర్యంలో మహిళలు ప్రచారం నిర్వహించారు.

గోదావరిఖనిటౌన్: కల్యాణ్‌నగర్‌లోని మేరు భవన్‌లో మేరు సంఘం అధ్యక్షుడు కీర్తి నాగరాజు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మక్కాన్‌సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ హాజరై చేతి గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. సంఘం నాయకులు పూర్తి మద్దతు తెలిపారు.

యైటింక్లయిన్‌కాలనీ: తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు కూసం రమేశ్, అబ్బిడి రాజిరెడ్డి కాంగ్రెస్‌లో చేరగా ఎంఎస్ రాజ్ ఠాకూర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కార్మిక కుటుంబాలకు జేఏసీ అండ


కార్మిక కుటుంబ సభ్యుల నిరసన

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికులకు జేఏసీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని జేఏసీ సంఘాల నాయకులు తెలిపారు. సోమవారం ప్రాజెక్టు లేబర్ గేట్ వద్ద కాంట్రాక్టు వారసత్వ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న కార్మికుల కుటుంబాలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 35 సంవత్సరాల నుంచి ప్లాంటులో ఎలక్ట్రికల్, ఆపరేషన్, హౌస్ కీపింగ్‌తో పాటు టౌన్‌షిప్‌లోని ఎలక్ట్రికల్‌తో పాటు ఇతర విభాగాల్లో పని చేస్తున్న కార్మికులను 60 సంవత్సరాలు దాటాయని తప్పించారని అన్నారు. అనారోగ్యంతో మృతిచెందిన కార్మికులు కూడా ఉన్నారని, వారి వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వారసత్వ ఉద్యోగాల నియామకాల్లో ఎన్టీపీసీ యాజమాన్యం అనేక ఇబ్బందులు పెట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. నియామకాలు చేపట్టకుండా కాలయాపన చేయడం ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టు కార్మికుల వారసులు అనేకసార్లు సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులకు మొర పెట్టుకున్నా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జేఏసీ యూనియన్ నాయకులు కూడా సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఏ కారణంతో వారిని తొలగించారో తెలపాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడ ఎన్టీపీసీ యునైటెడ్ ఫోరం నాయకులు చిలుక శంకర్, రాధారపు రాజ మల్లయ్య, చింతల సత్యం, పెగడపల్లి వెంకటస్వామి, నాంసాని శంకర్, భూమల్ల చందర్, సత్యం, లక్ష్మణ్, నాగభూషణం, శ్రీనివాస్, టి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు మేలు


మాట్లాడుతున్న కుమార్

ధర్మారం: నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఎస్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఖిలావనపర్తి శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం కుమార్ బైక్‌ర్యాలీని ప్రారంభించారు. మండలంలోని ఖిలావనపర్తి నుంచి సాయంపేట, గోపాల్‌రావుపేట, నందిమేడారం, చామనపల్లి, కొత్తూరు, కటికనపల్లి, బొమ్మారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల మీదుగా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చే పథకాలను బీజేపీ అమలుచేస్తుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మెడవేని శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే మూడు గంటల కరెంటే

- వెల్గటూర్ రోడ్ షోలో మంత్రి కేటీఆర్
- నమ్మితే గోస పడతాం: కొప్పుల


రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

వెల్గటూర్: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తుందని మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం వెల్గటూర్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాల్గొని మాట్లాడారు. రైతుబంధు ఆపాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతుల నోట్లో మట్టి కొట్టారని అన్నారు. . పాశిగామ వద్ద ఇథనాల్ పరిశ్రమను రద్దు చేసి దాని స్థానంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తామని, ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేత, జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, నాయకులు, పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఇథనాల్ బాధితుల నిరసన సెగ

మంత్రి కేటీఆర్‌కు వ్యతిరేకంగా పాశిగామ గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని పాశిగామ శివారులో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును పరిసర గ్రామాల ప్రజలు వ్యతిరేకించడంతో పరిశ్రమ రద్దు చేశారు. గ్రామ యువకులు పలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ మంత్రి కేటీఆర్ కాన్వాయ్‌కు అడ్డుతగిలి నిరసన తెలిపారు. వెంటనే పోలీసులు నిరసనకారులను అదుపుచేసి ఎటువంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా చూశారు.

పెగడపల్లి: మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు యువకులు బీఆర్ఎస్ నాయకుడు వెల్మ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు

- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి

సుల్తానాబాద్ : ఈనెల 30న నిర్వహించే ఎన్నికల పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల వద్ద పరిసరాలను మున్సిపల్ కార్మికులు శుభ్రం చేశారు. సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నటట్లు తెలిపారు. అర్హులైన వారు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రత్యేక అధికారులు తదితరులున్నారు.


గదులను శుభ్రంచేస్తున్న పారిశుధ్య సిబ్బంది